క్లుప్తంగా

వైఎస్సార్ బీమా అందజేత



మృతురాలి కుమారుడికి బీమా సొమ్ము అందిస్తున్న సచివాలయ సిబ్బంది

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ రెండో వార్డు ఆదర్శనగర్‌కు చెందిన సన్యాసమ్మ అనే మహిళ మృతి చెందడంతో వైఎస్సార్ బీమా మంజూరైంది. తక్షణసాయంగా విడుదలైన రూ.10వేలను సన్యాసమ్మ కుమారుడు కంచుబోయిన సురేష్‌కు ఆదర్శనగర్–1 సచివాలయ సిబ్బంది శుక్రవారం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీరెడ్డి, సచివాలయ అడ్మిన్ ఆదిలక్ష్మి, వెల్ఫేర్ సెక్రటరీ దేవినాయుడు, వలంటీర్ దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరావు, నమ్మి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ కళారూపాల్లో మేటి కూచిపూడి



ఆకట్టుకున్న నృత్యం

కొమ్మాది : ప్రపంచ కూచిపూడి నృత్య దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి, కళారత్న ఎ.బి. బాలకొండలరావు హాజరయ్యారు. కూచిపూడి నృత్యానికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు రావడానికి స్వర్గీయ వెంపటి చిన సత్యం చేసిన కృషి కారణమన్నారు. భారతీయ కళారూపాల్లో ఒకటిగా తెలుగు నేలపై పుట్టిన కూచిపూడి ఎందరో కళాకారులను తయారు చేసిందన్నారు.

శేషేంద్రశర్మకు నివాళులు



శేషేంద్రశర్మకు నివాళులర్పిస్తున్న అతిథులు

తగరపువలస : ఆధునిక సాహితీవేత్త గుంటూరు శేషేంద్రశర్మ 96వ జయంతి శుక్రవారం భీమిలిలోని ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో జరిగింది. మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాట్లాడుతూ శర్మ ఆంధ్ర, మద్రాసు విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించారన్నారు. కవి, విమర్శకుడు, సాహితీవేత్త, వక్తగా శర్మ సంస్కృతం, తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పండితుడన్నారు. ఆయనకు సాహిత్య అకాడమీ అవార్డు లభించిందన్నారు. భీమిలి మున్సిపాలిటీకి 1966లో కమిషనర్‌గా కూడా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
Between : O.S.54/2019
Bommaraju Madhava Rao ...Plaintiff
And
The Secretary, RPM R.K. Residency Owners Welfare Association, Visakhapatnam & 3 others ...Defendants
SUMMONS
To,
D-1: The Secretary, RPM R.K. Residency Owners Welfare Association, situated at D.No.7-60/8, Revallapalem, Madhurawada, Visakhapatnam,
D-2: Sri Devavarapu Kondala Rao, S/o. Venkata Rao, aged about 73 years, President: RPM R.K. Residency Owners Welfare Association, situated at D.No.7-60/8, Revallapalem, Madhurawada, Visakhapatnam.
D-3: Sri Durga Prasada Reddy, S/o. father's name not known to the plaintiff, aged about 48 years,Secretary: RPM R.K. Residency Owners Welfare Association, Revallapalem, Madhurawada, Visakhapatnam.
Please take notice that the above suit is filed for a declaration that the act of the defendants in demolishing the staircase from stilt floor to ground floor leading to the plaint schedule property is illegal and for other relieves and the matter stands posted to **06-11-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M.** failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.
(By Order of the Hon'ble Court)
S. ARUN DEV & K. RAJA GOPALA RAO
Advocates Behind Hotel Taj, Maharanipeta Visakhapatnam, **Cell: 9848366903**

వీణాపాణి.. విద్యాప్రదాయిని

వీణాపాణి..విద్యాప్రదాయిని సరస్వతీ మాత. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు, శుక్రవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారిని చదువులతల్లిగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. వేద వినుత.. విద్యాప్రదాత అయిన అమ్మవారిని నియోజకవర్గ వాసులు భక్తిశ్రద్ధలతో పూజించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. విద్యార్థులు సరస్వతీ పూజలు చేశారు.

- సరస్వతీదేవిగా అమ్మవారి దర్శనం
- చిన్నారులకు అక్షరాభ్యాసాలు



బబ్బేలమ్మ ఆలయంలో సరస్వతీ పూజల్లో పాల్గొన్న విద్యార్థులు

మధురవాడ: చంద్రంపాలెంలోని దుర్గాలమ్మ చదువులమ్మగా దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి, వందల బిందెల జలంతో కుంభాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో చంద్రంపాలేనికి చెందిన పిళ్లా అచ్చన్న, అక్కయ్యమ్మల కుమారులు పోతురాజు, లక్ష్మి, సూరి పాత్రుడు, సత్యవతి, పిళ్లా వెంకటరమణ, అమ్మాజీల కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో భారీ అన్న సమారాధన నిర్వహించారు.రేవళ్ల పాలెం భూలోక మాత ఆలయం, మధురవాడ సిద్ధేశ్వర పీఠాల్లో అమ్మవారికి విశేష అలంకరణ చేశారు.

చదువుల తల్లికి పూజలు

తగరపువలస: సంతపేట కొత్తమ్మ వారి ఆలయంలో అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించారు. రెడ్డివీధిలోని మండపంలో చిన్నారుల చేత సరస్వతీ దేవి పూజ చేయించారు. భీమిలి రోడ్డు ఆంధ్రా బ్యాంకు కూడలి వద్ద మండపంలో అర్చకుడు సోమయాజుల కల్యాణ చక్రవర్తి అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి విద్యార్థులతో పూజ చేయించారు. పాత మూలకుద్దులో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. చిప్పాడలో అమ్మవారి పూజ కోసం యువకులు చెరువుల నుంచి కమలాలను సేకరించారు. చిప్పాడలో అమ్మవారిని పుష్పాలతో అలంకరించారు. కుంకుమ పూజల్లో మహిళలు పాల్గొన్నారు.

బబ్బేలమ్మ ఆలయంలో..

పీఎం పాలెం: కారుషెడ్ బబ్బేలమ్మ ఆలయంలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించారు. ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు, సరస్వతీదేవి పూజలు నిర్వహించారు.

అమ్మవారికి కుంకుమ పూజలు

ఆనందపురం: పాడుగుపాలెంలో శుక్రవారం ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. విగ్రహ దాత కర్రోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సరస్వతీ దేవి అలంకరణలో సంతపేట కొత్తమ్మ తల్లి

అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ

లొడగలవానిపాలెంలో దుర్గాదేవిని ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ దర్శించుకున్నారు. సర్పంచ్ లొడగల రాజేశ్వరి ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. భీమిలి జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, బీఆర్బీ నాయుడు, పిన్నింటి వెంకటరమణ, బొట్ట ధనలక్ష్మి, టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు



సరస్వతీదేవిగా దుర్గాలమ్మ



సరస్వతీ దేవి అలంకరణలో బబ్బేలమ్మ



పాత మూలకుద్దులో ప్రత్యేక అలంకరణ



చిప్పాడలో అమ్మవారికి పుష్పాలంకరణ



సంతపేట రెడ్డివీధి మండపంలో సరస్వతీ పూజ



మధురవాడలో అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకులు



చిప్పాడలో మండపం వద్ద కుంకుమ పూజలు



పాడుగుపాలెం మండపంలో కుంకుమ పూజలు

దుర్గాదేవి సన్నిధిలో అన్న సమారాధనలు



మద్దిలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ముత్తంశెట్టి మహేష్

పద్మనాభం: మండలంలోని మద్దిలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నాలుగు వేల మందికి అన్నదానం చేశారు. ఈ అన్నదానాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంపతులు కంటుబోతు రాంబాబు, తులసి లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, సర్పంచ్ దంపతులు బుగత సన్యాసమ్మ, బుగత సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకుడు బుగత ఎర్నాయుడు పాల్గొన్నారు.

కార్మికవాడలో..

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు కార్మికవాడలో నీళ్ల ట్యాంకు వద్ద నిర్వాహకులు 5వేల మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. భీమిలి మండలం పాత మూలకుద్దులో, శింగనబంద పంచాయతీలో మండపం వద్ద అన్న సమారాధనలు నిర్వహించారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన అవసరం



స్వతంత్రనగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

మధురవాడ : అక్టోబర్–2023 పింక్ మాసాన్ని పురస్కరించుకుని మధురవాడ స్వతంత్రనగర్‌లో శుక్రవారం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. విప్రో మద్దతుతో కుశాల్ ప్రాజెక్ట్ కింద వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రొమ్ము స్వీయ పరిరక్షణ పద్ధతులతో 90 శాతం రొమ్ము క్యాన్సర్లు నయం చేయవచ్చన్నారు. ప్రతి ఏడాది 500,000 కంటే ఎక్కువ మంది చనిపోతున్నారన్నారు. వాసవ్య మహిళా మండలి కో ఆర్డినేటర్ కేవీ పార్వతి, ఎస్ఎల్ఎఫ్ ఆర్‌పీ లావణ్య, రాధిక తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా జగనన్న ఆరోగ్య సురక్ష



కణమాంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

తగరపువలస : చిట్టివలస జ్యూట్‌మిల్లు కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి చక్కటి స్పందన లభించింది. శ్రీనగర్, గాంధీబొమ్మ వీధికి చెందిన 350 మంది శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు దుర్గా కల్యాణి, శోభారాణి, శతపతి కీర్తి, గోవింద్, సుష్మిత, అనురాగ్, చందుశ్రీ, తరుణ్‌కుమార్ తదితరులు వీరికి సాధారణ, ప్రత్యేక వైద్య సేవలు అందించారు. జెడ్పీ బి.రాము శిబిరంలో పాల్గొన్న లబ్ధిదారులకు కేస్ షీట్లు, మందులు పంపిణీ చేశారు. వార్డు సచివాలయాల కన్వీనర్ జగుపల్లి ప్రసాద్, ఉప్పాడ నాగేశ్వరరావు, సిమ్మల ప్రసన్న, పందిరి విజయ్, చింతగుంట శివ, అక్కరమాని గంగాధర్, కొప్పల కృష్ణ, గిడుతూరి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



చిట్టివలస శిబిరంలో లబ్ధిదారులకు కేస్ షీట్లు, మందులు అందిస్తున్న జెడ్పీ రాము

ఆనందపురం : మండలంలోని కణమాంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సుమారు 300 మంది రోగులను పరీక్షించారు. అందులో 10 మందికి వివిధ రకాల శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించి, పెద్దాస్పత్రులకు రిఫర్ చేశారు. మండల ప్రత్యేకాధికారి పద్మావతి, సర్పంచ్ ఆబోతు అప్పలరాము, వైఎస్సార్‌సీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యుడు గొలగాని కృష్ణ, పినిశెట్టి సింహాచలం నాయుడు, యర్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాకాలనీ సచివాలయం పరిధిలో..

భీమునిపట్నం: జీవీఎంసీ 3వ వార్డు కృష్ణాకాలనీ సచివాలయం పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో 342 మంది రోగులు పాల్గొనగా వైద్యులు తగిన పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఏఎంహెచ్‌వో శ్రీనివాసరావు, డాక్టర్ కల్యాణి, సచివాలయ అడ్మిన్ సూర్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కోండ్రు రామసూరప్పుడు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, అనపర్తి సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

భగవాన్‌దాస్ కాలనీ..

మధురవాడ: జీవీఎంసీ 6వ వార్డు భగవాన్‌దాస్ కాలనీ 40వ వార్డు సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం జరిగింది. జెడ్పీ కనక మహాలక్ష్మి, వార్డు అధ్యక్షుడు బి. అప్పలరాజు ప్రారంభించి రోగులకు మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు పోతిన మూర్తిబాబు, సియాద్రి కనకరాజు, వై. జోగారావు తదితరులు పాల్గొన్నారు.



భగవాన్‌దాస్ కాలనీలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న రోగులు

అలరించిన సంగీత విభావరి

తగరపువలస: సంగివలస కొత్తమ్మవారి దేవాలయంలో జరుగుతున్న ధర్మ ప్రచార వారోత్సవాలలో భాగంగా శుక్రవారం సంగీత విభావరి నిర్వహించారు. గోర్తి వాగ్దేవి బృందంచే నిర్వహించిన ఈ సంగీత విభావరి భక్తులను ఆకట్టుకుంది.

సస్య రక్షణ చర్యలతో చీడపీడల నివారణ

ఆనందపురం : రైతులు పంటలకు సస్యరక్షణ చర్యలు చేపడితే చీడపీడలను నివారించవచ్చని భీమిలి డివిజన్ ఏడీ బి.విజయ్ ప్రసాద్ సూచించారు. మండలంలోని బోనిలో శుక్రవారం పర్యటించిన ఆయన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంటను ఎక్కువగా సుడిదోమ, పొడ తెగులు ఆశించినట్లు గుర్తించామని రైతులకు వివరించారు. సుడిదోమ నివారణకు ప్రైమ్ ట్రైజిన్ మందు ఎకరాకు 120 గ్రాములు, పొడ తెగులు నివారణకు హెక్సా కొనజాల్ మందు 400 మిల్లీలీటర్లు ఒక ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. తెగుళ్లు పొలమంతా వ్యాపించక ముందే మందును పిచికారీ చేస్తే పంట నష్టాన్ని నివారించుకోవచ్చన్నారు.

కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సీహెచ్ సంధ్యారత్న ప్రభ, వీఏఏ దిలీప్, రైతులు పాల్గొన్నారు.



బోనిలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

శిల్పారామంలో అలరించిన 'అష్టలక్ష్మీ వైభవం'

పీఎం పాలెం: దసరా ఉత్సవాల్లో భాగంగా శిల్పారామంలో నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తునికి చెందిన దర్పణ నాట్య అకాడమీ ఆధ్వర్యంలో జరగిన ఈ కార్యక్రమం మహా గణపతిం భజే నృత్యాంశంతో ప్రారంభం అయింది. అష్టలక్ష్మీ వైభవం నృత్యరూపకం, లింగాష్టకం, నవదుర్గల ప్రదర్శనలు అలరించాయి. కళాకారులు శ్రీ నితీష్, గాయత్రి, కుందనత్య, మహాలక్ష్మి, స్వరూప, సాహు, అనన్య, లనీష, అనూహ్య, రోషిణి, లోకేశ్వరి, దేవీ ప్రియ తమ నృత్య కౌశలం ప్రదర్శించారు. బి. లక్ష్మీ దేవి నృత్య దర్శకత్వం వహించగా స్థానిక పరిపాలన అధికారి టి.విశ్వనాధరెడ్డి పర్యవేక్షించారు.



శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో కళాకారులు

మారికవలసలో ఉచిత దంత వైద్య శిబిరం

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు మారికవలస ఆర్‌జీకే కాలనీలో శుక్రవారం అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు తదితరులు ప్రారంభించారు. ఇందులో కాలనీకి చెందిన పలువురికి దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంచి పెట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు రీనా, వి. ధీరజ్, పి. ముస్తాక్ ఖాన్, సీహెచ్ రఘురాం, కె. భావన తదితరులు పరీక్షలు నిర్వహించారు. బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు బండారు శివలక్ష్మి, రుషి, గాయత్రి, నారాయణరావు, జిలాని తదితరులు పాల్గొన్నారు.



ఉచిత శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

పద్మనాభం : అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఎం.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో మాట్లాడారు. ఎక్కడా తాగు నీరు, వీధి లైట్ల సమస్యలు ఉండకూడదన్నారు. చిన్నాపురం పంచాయతీకి రూ.8.52 కోట్లు ఇచ్చామన్నారు. ఈ పంచాయతీ సర్పంచ్‌తో పాటు సర్వసభ్య సమావేశానికి రాని సర్పంచ్‌లకు నోటీసులు ఇవ్వాలన్నారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీలు కోరాడ మంజు భార్గవి, ఈర్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే దేశభక్తి పెంపొందించుకోవాలి

పద్మనాభం: విద్యార్థి దశ నుంచే దేశభక్తి పెంపొందించుకోవాలని తహసీల్దార్ కోరాడ వేణుగోపాలరావు అన్నారు. 'నా భూమి నా దేశం' కార్యక్రమంలో భాగంగా పద్మనాభం తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం, గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ సంయుక్తంగా మట్టిని సేకరించారు. వేణుగోపాలరావు మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబ సభ్యులను గౌరవించడం మంచి సంప్రదాయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు రూపాకుల విశాలాక్షి, సుబ్రహ్మణ్యం కుమారుడు రూపాకుల రవికుమార్‌ను సన్మానించారు. సీఐ సన్యాసినాయుడు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రాము, బీజేపీ నేతలు శ్రీనివాసరావు, అప్పారావు, ఎస్.మహేష్, పి.కృష్ణారావు పాల్గొన్నారు.

అమ్మవార్లకు సారె సమర్పణ

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటోవార్డు రామన్నపేట, గాంధీబొమ్మ వీధికి చెందిన ప్రజలు ఎల్లారమ్మ మెట్టపై ఎల్లారమ్మ తల్లికి శుక్రవారం సారె సమర్పించారు. మేళతాళాలు, తీన్‌మార్‌లతో వివిధ రకాల స్వీట్లు, పండ్లు, పువ్వులను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. గణేష్ థియేటర్ కూడలి వద్ద మండపంలో అమ్మవారికి భవానీలు, ఇతర భక్తులు ఊరేగింపుగా వచ్చి కలశాలు, సారె సమర్పించారు. గాంధీబొమ్మ వీధిలోని అమ్మవారి చదురు నుంచి గురుభవాని పిల్లా మాణిక్యం ఆధ్వర్యంలో జ్యోతులు, కలశాలతో తగరపువలస, చిట్టివలస వీధుల్లో భవానీలతో కలసి అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు.



అమ్మవారి సన్నిధిలో సారెతో మహిళలు

జగనన్న కాలనీలు.. వెలుస్తున్న ఊళ్లు

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- 450 మంది రైతులకు ఎల్‌పీవోసీల పంపిణీ

పద్మనాభం: జగనన్న పట్టణ గృహ అభివృద్ధి, వైఎస్సార్–జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పథకాల కింద ప్రభుత్వం నిర్మిస్తున్నవి కాలనీలు కావని.. ఊళ్లని భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చిన 450 మంది రైతులకు ఎల్‌పీవోసీలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ వీఎంఆర్‌డీఏ అప్రూవ్ చేసిన 5 లేఅవుట్లలో 450 మందికి స్థలాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న రైతులకు ఎకరాకు 450 చదరపు గజాలు, డీ పట్టా రైతులకు ఎకరాకు 900 చదరపు గజాలు ఇచ్చామన్నారు. ఏళ్ల తరబడి ఎందుకు పనిరాకుండా హక్కులు లేని భూములను ల్యాండ్ పూలింగ్ కింద తీసుకుని వీటిని అభివృద్ధి చేసి వీటిపై రైతులకు చట్టబద్ధత కల్పించామన్నారు. ఈ భూములను అమ్ముకోవద్దని, వాటి విలువ పెరుగుతుందని రైతులకు సూచించారు. ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన ప్రతి రైతుకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, భీమునిపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచలి సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీలు కోరాడ మంజుభార్గవి, ఈర్ల రాజేశ్వరి, తహసీల్దార్ కోరాడ వేణుగోపాలరావు, కృష్ణాపురం సర్పంచ్ మొకర లక్ష్మీభవాని, పార్టీ నాయకులు సుంకర బంగారప్పడు, అముజూరి అప్పారావు, చందక శ్రీను, పల్లంటి చిన్నారావు, చందక పైడినాయుడు, మామిడి శివరామకృష్ణ, కోరాడ రామేశ్వరరావు, సీర సూర్పడు, బొలె అప్పలనాయుడు పాల్గొన్నారు.



ఎల్‌పీవోసీలు పొందిన రైతులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

తగరపువలస: చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆపరేషన్ జోన్–3 డీఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. కొండపేట, వాణీ విద్యానికేతన్, చిట్టివలస జెడ్పీ హైస్కూల్ పరిసరాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.